# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. M. NL. 18
స్థాపితం: 1980
సంపుటి: 57 సంచిక: 8
21-2-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# పగటి వేషగాళ్లకు చెంప పెట్టు!

## రామారావు పతనానికి నాంది కార్పొరేషన్ ఎన్నికలు



-ఈనాడు

అబ్బ! ఎంతదెబ్బ, ఎంతదెబ్బ, దిమ్మ తిరిగే దెబ్బకొట్టారు హైదరాబాదు-సికింద్రాబాదు ఓటర్లు! ఎవర్ని? పగటివేషాలతో ప్రజలను మోసందేసేవారెని; కోటలే మాటలతో అమాయకులపై మాయాజాలం చేసేవారిని; జిల్లా జిల్లాల నుండి వేలాదిమంది పార్టీ బానిసలను రప్పించుకొని, అధికారాన్ని దుర్వినియోగంచేసి ఎన్నికలను తారుమారుచేయాలనుకున్న రాజకీయ దురహంకారులను; బుద్ధివుంటే మళ్ళి మళ్ళి ఇటువంటి పనులు చేయకుండా, వేషాలువేయకుండా చెంప ఫెళీమనేట్టు కొట్టారు జంటనగరాల పౌరులు!!

ముఖ్యమంత్రి రామారావు కాషాయం కట్టాడు; ఎన్నికల ప్రచారంలో ప్యాంటు షాపు తగిలించి, జుట్టుకు రంగేసి నవ యువ్వనుడుగా ప్రజల కళ్ళుగప్పాడు; రెండు ఎన్నికలను గెలిచాడు. పాతసారాయిని కొత్తసీసాలోపోసి, దానికి కొత్త నామకరణంచేసి, కొత్త లేబిల్ తగిలించి నిత్యం ఒక కొత్త కార్యక్రమ ప్రకటనకు తనవేషాన్ని జతచేసి ప్రజలను మైమరపించాడు. ఈసినీవేషాలు, ఈసినీ డైలాగులు, ఈ సినిమాసీనులు చెల్లుబడి అయ్యాయి, అతనికి ఇంతకాలంగా కలిసి వచ్చాయి; రాజకీయంగా మిరిమీరిన లాభాలను చేకూర్చిపెట్టాయి. కార్పొరేషన్ ఎన్నికలలోకూడా ఆ మంత్రమే పారుతుందనుకున్నాడు; భంగుతిన్నాడు. చైతన్యరథం ఒక పాతాళభైరవి అని ఆయన గుడ్డినమ్మకం; సైకిల్ ప్రజలకు భ్రమకల్పించే ఒక విష్ణుచక్రమని ఆయన నమ్మకం; తాను సాక్షాత్తు కృష్ణపరమాత్మున్నని ఆయన విశ్వాసం. ఆ పాతనమ్మకంతోనే కార్పొరేషన్ ఎన్నికలలోకూడా ఆ చైతన్య రథాన్నెక్కాడు, సైకిల్ పట్టాడు; కాని ఈసారి ఆచైతన్యాన్ని జంటనగరాల ప్రజలు హస్తగతం చేసుకున్నారు, ఆ 'విష్ణు చక్రాన్ని' ఆయనమీదనే ప్రయోగించారు! తిరోగమనానికి ఇది నాంది; ధాన్నువస్తే అరుకోట్ల ప్రజలూ జంటనగరాల పౌరుల మార్గాననడిచినా ఆశ్చర్యం లేదోమోననిపిస్తుంది.

ఎంత ధైర్యంలేకుంటే, ఎంతసాహసం కాకుంటే, ప్రజలను ఎంత తెలివితక్కువ వారిక్రింద జమకట్టకుంటే ముస్లింలు ఎక్కువగావుండే పాతబస్తీ ప్రచారానికి ముఖ్యమంత్రి రామారావు ముస్లిం వేషంలో పోతాడా? ఉర్దూలో మాట్లాడుతాడా? వారికి మస్కాకొట్టాలని చూస్తాడా? కాలం ఎప్పుడూ ఒకటిగావుండదు; ప్రజలు ఎల్లకాలం కళ్ళుమూసుకొని వుండరు. ఈనగ్నసత్యాన్ని రామారావు గారు ఇప్పటికైనా గ్రహించగలుగుతారో లేదో మరి!

జంటనగరాల మునిసిపల్ కార్పొరేషన్ పౌరులు ఎన్నికల విషయమే మరచిపోయారు. పదిహేనేళ్ళ క్రితం ప్రత్యేక తెలంగాణా తీర్మానం చేసిన కారణంగా కౌన్సిల్ రద్దుచేయబడింది; అప్పటినుంచి కార్పొరేషన్ అధికార్ల చేతిలోనే వుంది. రాష్ట్రంలోని పంచాయితీలకు మునిసిపాలిటీలకు అంజయ్యగారి హయాంలో శాపవిమోచనం కలిగిందిగాని, హైదరాబాదు కార్పొరేషన్ మాత్రం శాపగ్రస్తంగానే వుండిపోయింది. ఇప్పటికైనా రాముడి పాదంతగిలి శాపవిమోచనం జరగలేదు; హైకోర్టు ఆదేశాలు అనుల్లంఘనీయమై ఎన్నికలు జరిగాయి.

ఫలితాలు వూహలను, అంచనాలను కాస్త తల్లక్రిందులు చేశాయి. కార్పొరేషన్ తమదేనన్న ధీమాకలిగిన తెలుగు దేశం వెనకబడిపోయింది. జంటనగరాలలోని 13 అసెంబ్లీ స్థానాలలో 1983 ఎన్నికలలో 6. 1985 ఎన్నికలలో 4 స్థానాలు పొందగలిగిన తెలుగుదేశం, ఇప్పుడు వెనుకబడిపోయిందంటే ఆ పార్టీ పట్ల హైదరాబాదు పౌరుల విశ్వాసం క్రమంగా తరుగుతున్నదనే అనుకోవాలి! నాల్గవ దవుతుందేమోనన్న భయసందేహాలుండిన కాంగ్రెస్ తన పరిస్థితిని

-కొరవ 7వ పేజీలో



పాతబస్తీ ప్రచారంలో ముస్లిం వేషంలో రామారావు



-ఉదయం

'నేను ఎందుకు రాజీనామాచెయ్యాలి?'

-ముఖ్యమంత్రి

"చేస్తారని ఎవరనుకున్నారు?"

-ఆరుకోట్ల ప్రజలు



పరువు, పదవి నిలుపుకున్న పిసిసి అధ్యక్షుడు వెంగళరావు



-ఆంధ్రభూమి


**India's Largest Selling T. V.**



CORONA SUPER 20"

CROWN-TV

COLOUR-B & W TV'S

Authorised Dealers: PHONE: 5428

**STEREO SOUNDS**

(TV'S & HOME APPLIANCES)

16/1087-E, TRUNK ROAD, NELLORE-1

OUR SERVICE TELLS THE DIFFERENCE

# ఎనిమిదేళ్లలో తుఫాన్‌ఖర్చు 50 కోట్లు!

అధికారంలో వున్నా, లేకపోయినా జిల్లా అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ ఉన్నవ్యక్తి, అఖిలభారత కాంగ్రెసు నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ప్రత్యక్షమౌతారు. జనవరి అకాల వర్షాలవల్ల సంభవించిన నష్టాలను పరిశీలించడానికి 20, 21 తేదులలో కేంద్ర బృందం నెల్లూరులో పర్యటించింది. ఈ బృందం సభ్యులు మనసుకుతెచ్చుకున్నంతమేరకే ఏసాయమైనా జరిగేది. వారికి అధికా

### కేంద్ర బృందానికి జనార్దనరెడ్డి నివేదన

రులు చెప్పేవివరాలు రొటీన్‌గావుంటాయి. ప్రజాప్రతినిధులు వారిని కలిస్తే, సమస్య అనుపానులు సమగ్రంగా వివరించవచ్చు: వారికి పరిస్థితి సుబోధకం చేయవచ్చు.

సాధారణంగా ఎమ్మెల్యేలు ఇటువంటి సందర్భాలలో ముందుండడం రివాజు. మన తెలుగుదేశం శాసనసభ్యులకు అంత శ్రద్ధ, ఓపిక, తీరిక ఎక్కడివి? అధికారంలో వున్నవారెవరూ పట్టించుకోకపోయినా, ఏ బాధ్యతలోనూలేని శ్రీ జనార్దనరెడ్డి మాత్రం 19 తేది రాత్రే, కేంద్ర బృందం సభ్యులను కలిశారు; నివేదిక సమర్పించారు. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ శ్రీవాత్సవ, రాష్ట్ర పునరావాస కమీషనర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, రెవిన్యూశాఖసహాయకార్యదర్శి శ్రీ దానం ఈ బృందంలో సభ్యులు.

జనార్దనరెడ్డి ఈ బృందానికి అందించిన వివరాలు వింటుంటే, కొరా అన్పిస్తుంది: ఆశ్చర్యంతో ముక్కున వేలు వేసుకుంటుంది. 1977 నుంచి, ఈనాటి వరకు ఎనిమిదేళ్ళలో తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలలో సహాయక చర్యల క్రింద జిల్లాలో 50 కోట్లు- అవును, అక్షరాలా యాభైకోట్లు- వెచ్చించారట. అయినా, ఎప్పుడు తుఫాన్ వచ్చినా, స్వర్ణముఖి, కాళంగి నదులుకాని, చెరువులు కాని తెగుతూనే వున్నాయి: మళ్ళీ అంతంత మొత్తాలు పెట్టవలసివస్తూనే వుంది.

ఏటా ఎదురౌతున్న ఈ విలయాల బారినుంచి ప్రజలను రక్షించేందుకు ఏదైనా వసరుందేమో చూడమని ఆయన కోరారు. స్వర్ణముఖి, కాళంగి నదులకు కృష్ణ, గోదావరి నదులవలె శాశ్వత పొర్లుకట్టలు నిర్మిస్తే, వరదలనుంచి రైతులకు రక్షణ లభించడమేకాక, రోడ్డు సౌకర్యాలు ఏర్పడుతాయని, గతంలో వాకాడు దగ్గర ఒక అరకిలో మీటరుదూరం ఇటువంటి పొర్లుకట్ట నిర్మించిన ఫలితంగా ఈ ఏడాది వేలాది ఎకరాలు వరదముంపు తప్పించుకున్నాయని చెప్పారు.

శాశ్వత పొర్లుకట్టకు 10 నుంచి 15 కోట్లు ఖర్చవుతుందని, కేంద్రం దీనికి నిధులు మంజూరుచేస్తే, వందలాది గ్రామాల రైతులకు శాశ్వతంగా ప్రకృతి శాపవిముక్తి దొరుకుతుందని చెప్పారు.

అల్లే, తిన్నెలపూడి దగ్గిర ఇప్పుడు జనుకమేటలు వేసినపొలాలకు, చిన్న పెద్ద రైతు తారతమ్యంలేకుండా అందరికీ పూర్తి నష్టపరిహారం సహాయంచేయాలని: రంగు మారిన వడ్లు రాష్ట్రప్రభుత్వం గిట్టుబాటు

### జిల్లావార్తలు

ధరకు కొనాలని: ఎనిమిదేళ్ళనుంచి దెబ్బమీద దెబ్బతింటున్న రైతాంగానికి అన్ని రకాల అప్పులూ రద్దుచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

అప్పుల రద్దుపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలసి సంప్రదించి నిర్ణయం తీసుకోవలసి వుంటుంది కాబట్టి, ఈలోగా 5 సంవత్సరాల మారిటోరియం ప్రకటించాలని జనార్దనరెడ్డి సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం, తాత్కాలికంగా చెరువుల రిపేర్లవంటి పనులకు తప్ప, శాశ్వత నివారణోపాయాలకు కేంద్రాన్ని నిధులు అడగడంలేదని ఆయన విమర్శించారు.

### గూడూరులో మళ్లీ వర్షం, నష్టం

"రామ"రాజ్యంలో ఎండా, వానలు కూడా గతులు తప్పుతున్నట్లున్నాయి. మొన్న జనవరి వర్షానికే రైతుల వెన్నెముక విరిగింది: ఇప్పుడు గూడూరులో మళ్లీ కుంభవృష్టి. 18 తేది మధ్యాహ్నం



11 గంటలప్పుడు, ఏకధారగా, కుండపోతగా కురిసిందివాన. గంటలో 79 మి. మీ. రికార్డయిందట. రోడ్లంతా జలమయమైనాయి.

ఫలితం- దాదాపు 300 ఎకరాలలో మిరప, వేరుసెనగ తోటలు పాడి

-కొరవ 8వ పేజీలో

# తిక్కన భారతానికి అందమైన మచ్చ

వర్తమాన సమాజం, ఏడాదికూడా విడవకుండా జరిపించే సాహితీ వసంతోత్సవాలు-కవిత్రయ జయంత్యుత్సవాలు, ఈఏడుకూడా కించిత్ లోపంలేకుండా జరిగిపోయాయి. 15 తేది తొలిరోజు- నన్నయ్యజయంతి; డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు; మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి తెలుగు శాఖాధ్యక్షుడు డాక్టర్ దేవళ్ళ చిన్నికృష్ణయ్య, తెనాలి రామకృష్ణుడి పాండురంగ మహాత్మ్యం గురించి ప్రసంగించి సన్మానం స్వీకరించారు.

16 తేది ఎర్రన జయంతి; శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తి నృసింహపురాణం, అరణ్యపర్వ శేషంపై మాట్లాడి సన్మానం అందుకున్నారు: శ్రీ కొండా రామచంద్రారెడ్డి సభను అధ్యక్షించారు.

17 తేది తిక్కన జయంతి. కాకినాడ పిఠాపురంరాజా కాలేజి రిటైర్డుప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణమాచార్యులు సన్మాన గ్రహీత, బెజవాడ గోపాలరెడ్డిసన్మాన దాత; శ్రీ సుందరాచారి అధ్యక్షత.

తిక్కన కవితాశిల్పంపై సమగ్రంగా, సోదాహరణంగా ప్రసంగించారు డాక్టర్ రామకృష్ణ. "తిక్కన తన జీవితపు మలిసంజ కెంజాయలో మహాభారతాన్ని రచించారు. ఆయనది న్యాయవాద, న్యాయమూర్తులను పోలిన మనఃప్రవృత్తి: సమన్వయ సంధాత. రాసిలోగాని, వాసిలోగాని తిక్కనరచించినన్నిపద్యాలు ఎవ్వరూ వ్రాయలేదేమో నన్నారు డాక్టర్ రామకృష్ణ.

తిక్కన కవితాసమాధిలో సంలీనమై

### కవిత్రయ జయంతులు

భారతాన్ని రచించాడని, ఆయన హరిహరనాథ తత్వాన్ని సైంధవవధఘట్టంలో ప్రతిబింబింపజేశాడని ఆయన చెప్పారు.

అలతి అలతి పదాలతో పద్యాలు వ్రాసే నైపుణ్యం, తిక్కనలో అపారం;

-కొరవ 7వ పేజీలో


# సంస్మరణ సభ

మచ్చలేని నాయకుడు, నిస్వార్థంగా జీవితమంతా
ప్రజాసేవకు అంకితంచేసిన మహామనీషి, మాన్యుడు

## స్వర్గీయ జి.సి. కొండయ్య

ప్రథమ వర్ధంతి సందర్భంగా 24-2-86 తేది
నెల్లూరు టౌన్‌హాలులో చిత్రపటావిష్కరణ,
సంస్మరణ సభ జరుగుతాయి. పై సభలో

శ్రీ పి. బాబుల్‌రెడ్డి, ఎం.పి. (రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు)
శ్రీ యస్. జైపాల్‌రెడ్డి, యం.పి. శ్రీ నాయని నరసింహారెడ్డి, యం.యల్.ఏ.
శ్రీ ఎరాసెజియన్, (తమిళనాడు జనతాపార్టీ అధ్యక్షులు)
శ్రీ బెజవాడ పాపిరెడ్డి, యం.పి. శ్రీ ధనెంకుల నరసింహం, (మాజీ ఎం.ఎల్.ఏ.
శ్రీ కె.వి. సుబ్బారెడ్డి, ఎం.ఎల్.ఏ.
శ్రీ యం. వెంకయ్యనాయుడు, (మాజీ ఎం.ఎల్.ఏ.)
శ్రీ ఆనం వెంకటరెడ్డి, (మాజీ మంత్రి)
శ్రీ ఖానురాజు, శ్రీ గునుపాటి రామచంద్రయ్య, శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డి, శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి, శ్రీ యస్.యస్. రాయల్‌రెడ్డి

తదితరులు పాల్గొందురు. ఎల్లరూ విచ్చేసి
జయప్రదం చేయ ప్రార్థన.

-నెల్లూరుజిల్లా జనతాపార్టీ.




ప్రథమ వర్ధంతి
నెల్లూరులో వారి స్వగృహమందు
24-2-86 తేది జరుగును.

28-2-86 తేది కృష్ణ (ఏ. సి.) లో

విడుదలకానున్న చిత్రం

## ఇది మన గోపాల్ రెడ్డి చిత్రం
## మనందరికి నచ్చే చిత్రం

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్



# ముద్దుల క్రిష్ణయ్య

S. గోపాల్ రెడ్డి B.Sc (Ag) * కోడి రామకృష్ణ

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి, జమీన్ రైతు ప్రెస్, 17/170, తిప్పరాజువారి వీధి, నెల్లూరు-524001